01ATP30F_01ATP30F.qxd 30-12-2024 PM 11:22 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 31 డిసెంబర్ 2024 పేజీలు : 04

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

- నియోజకవర్గంలో అభివృద్ధిపై పలు అంశాలను సీఎం దృష్టికి
- సభ్యత్వాల నమోదుపై కూడా చర్చ
- నగరాభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలు పరిశీలిస్తామన్న ముఖ్యమంత్రి


ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని సన్మానిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. విజయవాడలో ముఖ్యమంత్రితో మర్యాద పూర్వకంగా బేటి అయ్యారు. అదే సమయంలో నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నగరంలో చేపట్టాల్సిన పనులు గురించి కొన్ని ప్రతిపాదనలు ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించారు. అన్ని అంశాలను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు నియోజకవర్గంలో జరుగుతున్న సభ్యత్వాల నమోదుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. లక్ష్యానికి అగుణంగా సభ్యత్వాల నమోదు జరుగుతోందన్నారు. మరోవైపు పార్టీకి సంబంధించిన కొన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించినట్లు సమాచారం.

# నేడు ఫించన్ల పంపిణీ

-ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
-జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ ఏ.మలోల, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 306 అర్జీలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ స్వీకరించారు. ముందుగా భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి జిల్లా యంత్రాంగం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీ ఓపెన్ పెండింగ్ వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై శాఖల వారిగా టాప్ 20 స్థానాలను ప్రకటించడం జరిగింది. వాటిలో మొదటి స్థానంలో అగ్రికల్చర్, రెండవ స్థానంలో పబ్లిక్ హెల్త్, మూడవ స్థానంలో పంచాయతీరాజ్, నాల్గవ స్థానంలో ఎస్‌పిడిసిఎల్, ఐదవ స్థానంలో ఏపి హౌసింగ్ కార్పొరేషన్ వున్నాయని మిగిలిన శాఖలు కూడా సకాలంలో ప్రజా సమస్యల అర్జీలను పరిష్కరించే విధంగా చూడాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆదేశించారు. పోలీసుశాఖ వారికి సంబంధించిన పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్ అర్జీలను ఓపెన్ కూడా చేయలేదని, వాటిని వెంటనే ఓపెన్ చేసి 24 గంటల్లో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో కంబదూరు. యాడికి మండలాలు వెనుకబడి వున్నాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్టీఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, జిల్లా కో ఆపరేటీవ్ అధికారిని ఆదేశించారు. ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లను జనవరి 1వతేదీన నూతన ఆంగ్ల సంవత్సరం కావడంతో ఒక రోజు ముందుగానే ఈ నెల 31వతేదీన ఫించన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం నుండి ఫించన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఏ.మలోల, సిపిఒ అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, జెడ్‌పి సిఇఒ ఆర్.రామ చంద్రరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్‌బాష, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిపిఒ నాగరాజునాయుడు, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథ్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ జెడి ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్లనాయక్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిసిఒ అరుణకుమారి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఒ వెంకటరమణనాయక్, డిఇఒ ప్రసాద్‌బాబు, డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, ఎల్‌డిఎం నర్సింగరావు, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఒ అధికారులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు. ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కళ్యాణి, సంక్షేమ శాఖ ఏడి రసూల్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ

- గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన రహదారులు పూర్తి చేస్తాం - అధ్వానంగా ఉన్న రోడ్లను పరిశీలించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



గ్రామాల్లో రోడ్లను పరిశీలిస్తున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

**రొద్దం డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులను బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన రోడ్లు వేసి పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్ట్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని నలుగు గ్రామం నుండి దండేపల్లి క్రాస్ వరకు కోటి 18 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు పెద్ద గువ్వల పల్లి గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు 75 లక్షల రూపాయలతో చేపట్టబోయే పనులను సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలోనే పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని రాష్ట్రంలోనే కనివిని ఎరుగని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నాడని అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అంతేకాకుండా మనకు సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేసింది రాబోవు రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ గుంతలు లేని రోడ్లను చూస్తామన్నారు పెద్ద గువలపల్లి గ్రామంలో చాలా ఏళ్లుగా పురాతన బావి గ్రామం మధ్యలో ఉండటం ఇబ్బందిగా ఉందని ఆ బావిని పూడ్చాలని మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య సవితమ్మకు తెలియజేయడంతో సానుకూలంగా స్పందించింది అనంతరం ఈసీ హరీష్ తన స్వగృహంలో అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చంద్రమౌళి మాధవ నాయుడు నరహరి వెంకటరామిరెడ్డి రామకృష్ణప్ప శ్రీనాథ్ టైలర్ ఆంజనేయులు సర్పంచులు ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు అధికారులు నల్లూరు పెద్దమంతూరు పెద్ద గువ్వలపల్లి గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్


వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 30 , ప్రభాతవార్త ప్రతినిధి:**

పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల అందించే వినతులపై అధికారుల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. సోమవారం పిజిఆర్ఎస్ లో వినతులను స్వీకరించే ముందు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికపరమైన , కోర్ట్ కేసులకు సంబంధించిన వినతులకు తప్ప మిగిలిన అన్ని వినతులకు సరైన పరిష్కారాన్ని చూపాలని, ప్రతి వినతికి నాణ్యమైన సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాల్లో పర్యటించేటప్పుడు ఆ గ్రామాలకు సంబంధించిన పిజిఆర్ఎస్ వినతులను కూడా తీసుకొని వస్తారని, ఎలాంటి పరిష్కారం జరిగిందోనని అర్జీదారులతో కూడా మాట్లాడతారని , నిర్లక్ష్యంగా సమాధానాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి తెలిపినట్లు కలెక్టర్ వివరించారు. దీనిని బట్టి పిజిఆర్ఎస్ వినతులకు ప్రభుత్వం ఎంత ప్రధాన్యతనిస్తుందో అధికారులు గుర్తించాలన్నారు. వినతులకు సరైన , నాణ్యమైన సమాధానాలు రాయాలని, సమాధానం పంపే ముందు అర్జీదారుతో మాట్లాడాలని, అర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలని తెలిపారు. పని జరిగిన తర్వాతనే అర్జీ ను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా , సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హౌస్ ఓల్డ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ లో అర్జీలను అందజేయడానికి వచ్చే వారి కోసం సోమవారం ప్రత్యేకంగా కుర్చీల ను ఏర్పాటు చేసారు. డివిజనల్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అర్జీ దారులను గౌరవించాలని, వారికీ తాగు నీరు, కుర్చీలు , షెల్టర్ వంటివి సమకూర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రీ ఓపెన్ కేసుల విషయం లో రీ ఓపెన్ అవడానికి గల కారణాలను రాయాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన వాటికీ కూడా సంతృప్తి చెందని సమాధానాలు ఇస్తున్నారని, అధికారులు ఈ విషయం లో జాగ్రత్త గా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, డ్వామ పిడి విజయప్రసాద్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి బాయ్ , ఎల్ డి ఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్య శాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, శివ రంగ ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, డిఎం అండ్ హెచ్ ఓ, సైరాజ్ బేగం, ఐసిడిఎస్ అధికారి, వరలక్ష్మి పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్,డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ , కృష్ణప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, సివిల్ సప్లై అధికారులు వంశీ కృష్ణారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మైనింగ్ అధికారి ,వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ ఈ పి ఆర్ మురళి మోహన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏడి హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ కృష్ణయ్య, ఏపీ మార్క్ ఫెడ్ అధికారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరువు సీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ వరం..

- ప్రభుత్వ విప్ కాలవ ప్రకటన


ప్రభుత్వ విప్ కాలవ ఫైల్ ఫోటో

**రాయదుర్గం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

నదులను అనుసంధానించడం ఒక్క చంద్ర బాబుకే సాధ్యమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఏటా సముద్రంలో కలిసిపోయే గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని రాయలసీమను సస్యశామలం చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు తపన ఫలింతంగానే గోదావరి - కృష్ణా - పెన్నా నదుల అనుసంధానం జరగబోతోందన్నారు. ఎప్పటి నుంచో కేవలం ప్రతిపాదనల్లోనే ఉండిపోయిన నదుల అనుసంధాన ప్రక్రియ సీఎం ప్రత్యేక చొరవతో కార్యరూపం దాల్చబోతుండటం హర్షించదగ్గ పరిణామన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆయనకున్న ప్రత్యేక పలుకుబడిని విశాల ప్రజా ప్రయోజనాలకు ఉపయోగిస్తున్న తీరు రాష్ట్ర భవిష్యత్తుపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న బాధ్యతకు అద్దం పడుతుందన్నారు. సీమ జిల్లాల్లో ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సీఎం ఆలోచనకు నిదర్శనమే ఈ నదుల అనుసంధానమని పేర్కొన్నారు. వరద సమయంలో గోదావరి నుండి రోజుకు రెండు మూడు టీఎంసీల నీటిని మళ్ళించడంవల్ల రాష్ట్రానికి ఎంతోమేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా సీమజిల్లాల్లో సాగునీరు, తాగు నీటి సమస్య రోజురోజుకు జటిలంగా మారుతున్న సమయంలో ఈప్రతిపాదన ఎంతో ఊరటనిస్తోందన్నారు. నదులఅనుసంధానం ద్వారా సముద్రంలో కలిస్తున్న జలాలను ఉపయోగించుకోగలిగితే రాష్ట్రం సుభిక్షంగా వుంటుందని ముఖ్యమంత్రి ఈ ప్రక్రియచేపట్టడానికి కార్యోన్ముఖులుకావటం హర్షించతగ్గ పరిణామమన్నారు. సుమారు రూ.80వేల కోట్లవ్యయంతో చేపట్టబోయే ప్రాజెక్టును రాబోయే 3నెలల్లో ప్రారంభానికి ప్రయత్నిస్తుండటం ముదావహమన్నారు. గోదావరి జలాలతో కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ ఆయకట్టు భూములకు సాగు నీరు అందించడం సాధ్యపడుతుందన్నారు. పోటవరం ద్వారా కృష్ణా నదికి గోదావరి జలాలు మళ్ళించడంతో పాటు బొల్లాపల్లి వద్ద జలాశయం నిర్మించి అక్కడనుండి బనకచెర్లహెడ్ రెగ్యూలేటరుకు నీరు వళ్ళిస్తారని వివరించారు. దీని వల్ల 345 టీఎంసీల నీరుఉపయోగించే అవకాశం లభిస్తుందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను సీమ జిల్లాలకు ఎక్కువ శాతం ఉపయోగించే వీలు కల్పించే ఈ బృహత్తర పథకంతో సీమ భవిష్యత్తు పూర్తిగా మారిపోతుందని కాలవ అభిప్రాయపడ్డారు. హంద్రీనీవా, గాలేరునగిరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.

# నదుల అనుసంధానం పోలవరం నుంచి చేపట్టాలి

- పోలవరం కుడి కాలువ విస్తరించి నదులు అనుసంధానం సరికాదు.
- సోమశిలతో అనుసంధానం చేస్తూ పథకాన్ని రూపొందించే విషయాన్ని పరిశీలించాలి
- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి లక్ష్మీనారాయణ వెల్లడి


టి. లక్ష్మీనారాయణ

**అనంతపురం, డిసెంబర్ 30, (ప్రభాత వార్త బ్యూరో)**

గోదావరి కృష్ణా పెన్నా నదుల అనుసంధాన పథకాన్ని పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు నుండే చేపట్టాలి అని ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్, నీటి పారుదల నిపుణులు టి.లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. సోమశిల రిజర్వాయర్ తో అనుసంధానం చేస్తూ నదుల అనుసంధానం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఈ విషయాన్ని నీటిపారుదల నిపుణులు అధ్యయనం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల గరిష్ట ఎత్తులో నిర్మించి, 194 టీఎంసీల నీటి నిల్వ చేసినప్పుడే ఈ నదుల అనుసంధాన పథకంద్వారా గరిష్ట ప్రయోజనాలు వనగూడుతాయి అని ఆయన అన్నారు. ఈ నదుల అనుసంధాన పథకంలో భాగంగా రు.6,020 కోట్ల వ్యయంతో మొదటి దశ నిర్మాణాన్ని పూర్తి చేసి 73 టిఎంసి గోదావరి వరద జలాలను తరలించే లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఆహ్వానించదగిన పరిణామం అని ఆయన చెప్పారు. బుడమేరు వరద సందర్భంగా బుడమేరు మళ్ళింపు కాలువ ప్రవాహం ప్రకాశం బ్యారేజీలోకి చేరకుండా ఎగదన్నిన తాజా అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని, పోలవరం కుడి కాలువను విస్తరించడం ద్వారా నదుల అనుసంధాన పథకాన్ని చేపట్టడం అంత ప్రయోజనకరంగా ఉండకపోవచ్చు అని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రాధాన్యతా పథకం కింద త్వరితగతిన నిర్మిస్తామని కూడా ప్రకటించింది. మూడు దశల్లో 53.80 టిఎంసి గోదావరి వరద జలాలను తరలించి, 4.80లక్షల ఎకరాలఆయకట్టుకు సాగు నీరుఅందిస్తామని, మొదటిదశలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న 2.10 లక్షల ఎకరాల ఆయకట్టుకు, రెండవ దశలో మూడు మధ్య తరహా ప్రాజెక్టుల కింద 70,000 ఎకరాలకు, మూడవ దశలో రెండు లక్షల కొత్త ఆయకట్టుకు సాగునీరు మరియు దాదాపు 26 లక్షల జనాభాకు త్రాగునీరు అందిస్తామని శాసన సభలో కూడా ప్రకటించారు అని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గోదావరి కృష్ణా పెన్నా నదుల అనుసంధాన పథకాన్ని చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రతిపాదిత ఆయకట్టు ప్రాంతమైన మెట్ట ప్రాంతాల మీదుగా అలైన్మెంట్ ఉండేలా పథకాన్ని రూపొందించి, గోదావరి నదికి సమీప ప్రాంతంలో దాదాపు వంద టిఎంసిల నిల్వ సామర్థంతో ఒక రిజర్వాయరు, అలాగే, ప్రతిపాదిత బొల్లాయపల్లి రిజర్వాయరును నిర్మించి, వైకుంఠపురం వద్ద కృష్ణా నదిని గోదావరి నదీ జలాలను దాటించి, నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టుకు మరియు నిర్మాణంలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు ప్రతిపాదిత ఆయకట్టులో అత్యధిక భాగానికి సాగునీరందిస్తూపెన్నానది(సోమశిల రిజర్వయరు) తో అనుసంధానం చేసేలా పథకాన్ని రూపొందిస్తే అత్యధిక ప్రయోజనం వనగూడుతుందేమో ఇంజనీరింగ్ నిపుణులు అధ్యయనం చేయాలని లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. గోదావరి జలాల తరలింపు ద్వారా కృష్ణా డెల్టా మరియు నాగార్జునసాగర్ ఆయకట్టులకు ప్రస్తుతం అందజేస్తున్న కృష్ణా జలాలను ఆదాచేసి, శ్రీశైలం జలాశయం నుండి రాయలసీమ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న తెలుగు గంగ, హంద్రీ నీవా, గాలేరు నగరి, వెలిగొండ ప్రాజెక్టులకు నీటిని అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిరంతర నిఘాతో నేరాల నియంత్రణ

- జిల్లా నేర గణాంకాల వార్షిక నివేదిక2024 విడుదల - గత ఏడాది తో పోలిస్తే 31.9 శాతం తగ్గు ముఖం - విలేకరుల సమావేశంలో ఎస్పీ రత్న


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రత్న

**పుట్టపర్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడంవల్ల ఈఏడాది జిల్లాలోనేరాలు తగ్గుముఖంపట్టాయని జిల్లాఎస్పీ రత్నతెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. 2024లో జిల్లాలో నమోదైన వివిధ కేసులు, బాధితులకు అందించిన సత్వర పరిష్కారం, పోలీసుశాఖ పనితీరుపై వార్షిక నివేదికను గణాంకాలతోసహా ఈసందర్భంగా వివరించారు. సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట..అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో పాటు పీ.డీ యాక్ట్ ప్రయోగం, పల్లెనిద్ర, పౌరహక్కులు, సైబర్‌నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే అఘాయిత్యాలు తదితర వాటిపై అవగాహన చర్యలతో జిల్లాలో గత యేడాదితో పోలిస్తే నేరాలు 31.9 శాతం తగ్గాయని ఎస్పీతెలిపారు. నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు లు సమర్థవంతంగా పని చేశారని, కమ్యూనిటి పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈఏడాది పటిష్టమైన బందోబస్తు మధ్యసాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామన్నారు. వార్షిక నివేదికలో ప్రధానాంశాలివే... గాంబ్లింగ్, మట్కాతదితర అసాంఘికకార్యకలాపాలపై జిల్లాపోలీసులు ఉక్కుపాదంమోపారు. ఈఏడాది మొత్తం627కేసులు నమోదు చేయడం తోపాటు ఆయాకేసులలో నిందితులైన 2,757మందిని అరెస్టుచేశారు. రూ.98,96,933 స్వాధీనం చేసుకొని, న్యాయస్థానంలో వారిని హాజరు పరిచా రు. ఇందులో కొన్ని కేసులు డ్రోన్ లను ఉపయో గించి చేదించినవి ఉన్నాయి. 13 గంజాయి కేసులు నమోదు చేశారు. 36 మందిని అరెస్టు చేసి 24.1కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రాపర్టీ కేసులలో 107 కేసులను ఛేదించి, నిందితులనుండి రు.1,44,38,088 రికవరీ చేశారు. అక్రమ మద్యం రవాణాకు సంబంధించి 475 కేసులు నమోదు చేసి 579 మందిని అరెస్టు చేశారు. 1118 కేసులు నమోదు చేసి 1,161 మందిని అరెస్టు చేశారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు గత ఏడాది 107 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది జిల్లా పరిధిలో 102 కేసులు నమోదయ్యాయన్నారు. 4.6శాతం తగ్గాయన్నారు. ఈయేడాది జూన్‌నుండి పౌరహక్కుల దినోత్సవరను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతినెలా అన్నీ శాఖల అధికారుల సమన్వయంతో ప్రతిమండల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న జిల్లాలోని నలుగురు వ్యక్తులపై పీ.డీ యాక్టు ప్రయోగించి, వివిధరకాల నేరాలకు పాల్పడుతున్న 126 మందిపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేసి వారిపై నిఘా వుంచామన్నారు. గత యేడాది 544 రోడ్డు ప్రమాద కేసులు నమోదు కాగా, ఈ యేడాది 550కేసులు నమోదు అయ్యాయి. రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించడం తో పాటు, ఓపెన్ డ్రింకింగ్ డ్రంకన్ డ్రైవ్‌పై ప్రత్యేకదృష్టి సారించడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. మహిళలపై నేరాల నియంత్రణకు పోలీసులు పటిష్టచర్యలు తీసుకోవడం మంచి ఫలితాన్నిచ్చింది. గతఏడాదితో పోలిస్తే ఈఏడాది మహిళలపైనేరాలు 6.72శాతం తగ్గాయన్నారు. ఆత్మహత్యలకు సంబందించి పోలీసులుచేసిన అవగాహన సదస్సుల వలన గత ఏడాది తో పోలిస్తే 18 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 9 కేసులు నమోదు అయ్యాయి. చీటింగ్ కేసులు గత ఏడాది 271 నమోదు కాగా, ఈ ఏడాది 182 కేసులు నమోదయ్యాయి. 20.5శాతం తగ్గాయి. సైబర్ నేరాలు ఈ ఏడాది 39 కేసులు నమోదయ్యాయి. రూ 80,25,000 విలువగల 580 మొబైల్ ఫోన్లు రికవరీచేశారు. జిల్లాలో జరిగే పలు నేరాల నియంత్రణ మరియు ధర్యాప్తును మెరుగుపరచడానికి అధికారులు మరియు సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్‌పేరుతో సాంకేతికపరిజ్ఞానాన్ని ఉపయోగించి, వర్క్ షాపులు, ట్రైనింగ్ క్లాస్లు, నిర్వహించి వారి నైపుణ్యాలను మెరుగు పరిచేవిధంగా ప్రణాళికలను రూపొంధించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డియస్పీలు విజయ్ కుమార్, శివనారాయణ స్వామి, స్పెషల్ బ్రాంచ్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డీసీఆర్బీ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ ప్రదీప్ కుమార్, సిఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

# వినోద్‌కుమార్ దారుణ హత్య కేసులో ముద్దాయికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష - తీర్పు వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

సిఆర్. నెంబర్ 109/2022, ఎస్‌సి నెంబర్ 172/2023 బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్, అనంతపురం జిల్లా అనంతసాగర్‌కాలనీకి చెందిన మరూరు రత్నమయ్య అలియాజ్ చాకలి రత్నమయ్య సన్/ఆఫ్ ముత్యాలప్ప అను వ్యక్తికి వినోద్‌కుమార్ దారుణ హత్య కేసులో ఐపిసి సెక్షన్ 304-2 కింద 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ 10,000 ఫైన్ విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు వెలువరించారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే, మృతుడు వినోద్‌కుమార్ తన స్నేహితుని పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొని, తన స్నేహితులతో కలసి శివమ్మ హోటల్ వద్ద మాట్లాడుకుంటూ ఉండగా బుక్కరాయసముద్రం మండలం అనంతసాగర్ కాలనీకి చెందిన మరూరు రత్నమయ్య అను అతను గతంలో వైన్‌షాప్ దగ్గర జరిగిన గొడవలు మనసులో పెట్టుకొని గొడవ పడుతూ ఉండగా మృతుడు వినోద్‌కుమార్‌రత్నమయ్యకు సర్ది చెప్పగా ముద్దాయి రత్నమయ్యకు బోయ కులస్తులతో ఇంతకు మునుపు ఉన్న పాత కక్షలు మనసులో పెట్టుకొని బోయవాడైన మృతుడు వినోద్‌కుమార్‌ను చంపితే నా జోలికి ఎవరు రారు అనే ఉద్దేశ్యంతో రత్నమయ్య కత్తితో వినోద్‌కుమార్ ఛాతిపై పొడిచి చంపడం జరిగింది. అతనిపై బుక్కరాయసముద్రం పోలీసులు తేది 15.4.2022 సిఆర్ నెంబర్ 109/2022గా ఐపిఎస్ సెక్షన్ 302, కింద కేసు నమోదు చేసి, అప్పటి సిఐ డి.రాము దర్యాప్తు చేసి చార్జి షీటు దాఖలు చేశారు. అది ఎస్‌సి 172/2023గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో నమోదై, ప్రాసిక్యూషన్ తరపున 8 మంది సాక్షులను విచారించగా మరూరు రత్నమయ్యపై నేరం రుజువు కావడంతో అతనికి 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లుహరినాథ్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్ష్యాలు సేకరించి ముద్దాయిలకు శిక్ష పడేలా అప్పటి సీఐ డి.రాము కృషి చేశారు. కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ, వెంకటేష్‌నాయక్, ఎఎస్ఐ ఎస్. మల్లిరెడ్డి, కానిస్టే బుళ్లు బి.రామమోహన్, ఎ.ప్రసాద్‌కుమార్, లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, సాక్షులను కోర్టుకు హాజరు పెట్టడంలో గట్టిగా కృషి చేశారు. కాగా ఈ కేసులో జిల్లా ఎస్‌పి పిపిని, సంబంధిత పోలీసులను అభినందించారు.

# అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి

## - వామపక్ష పార్టీల పిలుపు

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఆ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి టవర్‌క్లాక్ దగ్గర ఉన్న గాంధీ వవిగ్రహం దాకా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఓబులు, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్ మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానకరంగా పార్లమెంట్ సాక్షిగా దూషించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు దేశ వ్యాప్తంగా వామపక్షాలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. దేశమంతా నేడు అమిత్‌షా చర్యలను ఖండిస్తున్నా ఆయన ఏ మాత్రం తగ్గటం లేదన్నారు. రానున్న కాలంలో కార్పోరేట్ శక్తులకు సంపదను మరింత దోచిపెట్టేందుకు ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారన్నారు. ఒక నియంతృత్వ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి జమిలి ఎన్నికల పేరుతో ఆర్ఎస్ఎస్ తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కార్పోరేట్ శక్తుల ఎజెండా ముందుకు తీసుకొచ్చాయని, విజన్ 2047 పేరిట ఇక్కడ ఆంధ్రప్రదేశ్, ప్రధాని మోదీ చెబుతున్న దంతా కార్పోరేట్ల ఎజెండా, విజన్ మాత్రమేనని తెలిపారు.

కార్పోరేట్ల విజన్‌ను అమలు చేసేందుకు బిజెపి తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని, అందులో భాగమే అంబేద్కర్‌ను అవమా నిస్తూ ఒక మత ఎజెండాను ముందుకు తీసుకొచ్చిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే ఒక నియ ంతృత్వం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి జమిలి ఎన్నికల పేరుతో ఆర్ఎస్ఎస్ తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కార్పోరేట్ శక్తుల ఎజెండా ముందుకు తీసుకొచ్చాయని, విజన్ 2047 పేరిట ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో, ప్రధాని మోడీ చెబుతున్నదంతా కార్పోరేట్ల ఎజెండా, విజన్ మాత్రమేనని తెలిపారు. కార్పోరేటర్ల విజన్‌ను అమలు చేసేందుకు బిజెపి తీవ్రమైన ప్రయ త్నం చేస్తుందని, అందులో భాగమే అంబేద్కర్‌ను అవమానిస్తూ ఒక మత ఎజెండాను ముందుకు తీసుకొచ్చి ఉదన్నారు. ఈ విషయాన్ని ప్రజలం దరూ తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే ఒక నియ ంతృత్వం ప్రభుత్వం దేశంలో ఏర్పడే అవకాశం ఉంద న్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పార్లమెం ట్‌లో అవమానించా రంటే రా జ్యాంగాన్ని అవమానించి నట్లేనని తెలిపారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, పున:సమీక్ష చేస్తామని బిజెపి ఏది చెబు తుందో అందులో భాగంగానే అంబేద్కర్‌పై ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసినట్లు వామపక్షాలు భావిస్తున్నాయన్నారు. 75 సంవతసరాల తరువాత కూడా అదే రకమైన దాడులు కొనసాగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, మనువాద పార్టీల 1947 స్వాతంత్ర్య పోరాటంలో సామ్రాజ్య వాదులు బ్రిటీ స్ వారి తొత్తులుగా సామర్కర్ వంటి వారు వ్యవహరించిన తీరు గుర్తు చేసు కోవాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రజాస్వామ్య విలువలు, హక్కులు లేకు ండా చేయాలనే ఉద్దేశ్యంతో హోం మంత్రి మనువాద సంస్కృతిని ప్రజల్లోకి చొప్పిస్తున్నారని, మత కలహాలు రేపటానికి, ఏకచత్రా ధిపత్యం అధికారంలో ఉండటం ఎత్తుగడలో భాగంగా అంబేద్కర్‌పై దాడి చేస్తున్నారన్నారు. మను వాద సంస్కృతిని ఓడించడానికి, ప్రజలను చైతన్య పరచటానికి వామపక్ష పార్టీలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయ కుడు నాగరాజు, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ముర్తుజా, ఆర్.వి.నాయకులు, చంద్రశేఖ ర్‌రెడ్డిరెండ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, మల్లికార్జున సిపిఐ నగర కార్యదర్శి శ్రీనివాసులు, రమణ, అల్లిపీర, పద్మావతి జయమ్మ, సిపిఎం నగర కమిటీ సభ్యులు ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, ఓబుళే సు, లతీఫ్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

# ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

బుక్కరాయసముద్రం డిశంబర్ 30 ప్రభాతవార్త

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బుక్కరాయసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎం.ఆర్.సి కార్యాలయం నందు 2025 డైరీ క్యాలెండర్లను బుక్కరాయసముద్రం మండల విద్యాశాఖ అధికారులు నవీద, లింగా నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లడుతూ డైరీ ఈసంవత్సరంలో విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులను అధ్యాపక దర్శిని నందు పొందపరిచారని ఇవి ఉపాధ్యాయులకు ఉపయో గపడుతాయని అలాగే యు.టి.ఎఫ్ నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య మాట్లడుతూ ఉపాధ్యాయులకు సంబందించిన ఏపిజిఎల్ఐ బకాయయిలు పిఫ్ బకాయిలు పెంక్షనర్లుకు రావల సిన ఆర్థిక బకాయిలు 12వ పిఆర్సి ఏర్పాటు, 30% ఐఆర్ తదితర డిమాండ్ల ఈ సంవత్సరంలోనైనా తీర్చాలని డిమాండ్‌చేశారు. సమస్యల పరిష్కరానికి భవిష్యత్తులో పెద్దఎత్తున పోరాటాలకు సిద్దం కావాలని ఉపాధ్యాయులను కోరారు .అలాగే కాకినాడులో 5,6,7,8 తేదిల్లో జరిగే 17వ విద్య,వైజ్ఞానిక స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేంద్ర, మండల ప్రెసిడెంట్ మహమ్మద్‌గౌస్, మండల్ జనరల్ సెక్రటరీ పవనకుమార్, మహాసభ ప్రతినిది సీతారామిరెండ్డి, గౌరవ అధ్యక్షులు హేని మార్క్, శివప్ర సాద్, రెడ్డప్ప, చాంద్ భాషా, తదితిరులు పాల్గొన్నారు.



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఉపాధ్యాయులు

# కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి - నార్పలలో సిపిఐ నేతల రాస్తారోకో

నార్పల, డిసెంబర్ 30. ప్రభాతవార్త :

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన పదవి నుంచి వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. నార్పల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ సర్కిల్ వరకు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ సింగనమల నియోజకవర్గ కార్యదర్శి పి. నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై, పార్లమెంటులో అంబేద్కర్‌ను ఉద్దేశించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వ్యతిరేకతను కలిగించాయి. అంబేద్కర్ పేరు తలుచుకుంటే స్వర్గం లభిస్తుందని పేర్కొనడం హేతువాద సమాజానికి అవమానకరం. ఈ వ్యాఖ్యల కోసం అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలి. లేకుంటే రాజీనామా చేయాల్సి అంటూ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, సహాయ కార్యదర్శి చాపల రామాంజి ,సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, సూరి, తిరు పత మ్మ, ఐసు పార్వతమ్మ, అ ల్తాఫ్, మారుతి హక్కుల తదితరులు పాల్గొన్నారు. సిపిఐ నాయకులు కేంద్ర హోం మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, ఇలాంటి అవాంఛనీయ వ్యాఖ్యలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మం డల ప్రజల మద్దతుతో తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిపిఐ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి పాటిస్తోందని విమర్శించారు. సమాజాన్ని సమతు ల్యంగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అభిప్రాయ పడ్డారు. నార్పల మండల కేంద్రంలోని గాంధీ సర్కిల్‌లో పెద్ద ఎత్తున జనం గుమి కూడి, కేంద్ర హోంమంత్రిపై నినాదాలు చేయడం గమనార్హం. సిపిఐ నేతలు నిరసనకు మరింత బలం చేకూర్చేందుకు ప్రజల మద్దతు కోరారు.





రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఐ నేతలు

# హంద్రీనీవా పనులపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

## - కలెక్టర్‌కి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ వినతి

అనంతపురం డిసెంబరు 30:( ప్రభాతవార్త బ్యూరో)

హంద్రీనీవా కాలువ రెండో దశ పనుల్లో కాంక్రీట్ పనులు చేపడుతున్నట్లు ఇందుకు నిధులు కూడా విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిన నేపథ్యంలో రైతుల్లో ఆందోళన మొదలైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆవేదన చెందారు. సోమవారం జిల్లా కలెక్టర్ కి రాసిన వినతిలో ఈ మేరకు పలు సూచనలు చేశారు. హంద్రీ నీవా రెండవ దశ కాలువ కాంక్రీట్ పనులు చేసే విషయంలో రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు.

హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలో భూగర్భ జలాలు పెరిగి , బోర్లు రీఛార్జ్ అవుతున్నాయని రైతులు పంటలు పండించు కుంటున్నారని గుర్తు చేశారు. అలాంటిది హంద్రీనీవా రెండో దశ పనుల్లో కాలువకు ఇరువైపులా , అడుగు బాగాన కూడా కాంక్రీట్ వేయాలని ప్రభు త్వం నిర్ణయించిన నేపథ్యంలో రైతులకు కంఠశోష మిగులుతుందని అన్నా రు. కాలువ చుట్టూ సిమెంట్ పనులు చేపడితే భూగర్భ జలాలు పెరగ వని తద్వారా రైతులు వేసికొనిన బోర్లు ఎండిపోతాయని గుర్తు చేశారు. పంటలు పండించేందుకు అవకాశం లేకుండా పోవడంతో భయంకరమైన కరవు వస్తు ందని కలెక్టరుకు ఇచ్చిన వినతిలో వివరించారు. ఉమ్మడి అనం తపురం జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటీల ద్వారా సాగు నీరు అందించాల్సి ఉండగా పిల్ల కాలువ నిర్మాణం చేపట్టలేదని అన్నారు. కనీసం ఇప్పుడు కాలువల్లో ప్రవహించే నీటి ద్వారా నైనా భూగర్భ జలాలు పెరుగ ుతున్నాయని వాటిని కూడా రైతులకు దూరం చేస్తున్నారన్నారు. రైతుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని కాంక్రీట్ పనులు కాకుండా కాలువను పది క్యూ సెక్కుల సామర్థ్యముతో కాలువను నిర్మించి రైతులను ఆదుకోవాలని సూచించారు. దీనిపై చర్చించడానికి రైతులతో అఖిలపక్ష సమావేశం ఏర్పా టు చేయాలని ఇందుకు రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ పాల్గొన్నారు.

# 3న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, ఏపి పాఠశాల విద్యాశాఖ ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను జనవరి 3న రాప్తాడు ఏపి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు డిఈఓ ప్రసాద్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం యాజమాన్యంలోని అన్ని ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు తయారు చేసిన సైన్స్, గణితానికి చెందిన ప్రాజెక్ట్ సైన్స్ ఫైర్‌లో ప్రదర్శింపబడుతుందన్నారు. కావున జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూర్బా, మోడల్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల సైన్స్, గణిత ఉపాధ్యాయుల తమ విద్యార్థులకు మార్గదర్శనం కల్పించి ప్రతి పాఠశాల నుంచి మూడు ప్రాజెక్టు లను జనవరి 2వ తేది జరుగనున్న మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శ నలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయుల/ప్రిన్సిపాల్స్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా సైన్స్ అధికారి పర్యవేక్షించాలని కోరారు. ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలలో నాణ్యమైన, నవీనమైన ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించేలా సైన్స్, గణిత ఉపాధ్యాయులు మార్గదర్శనం చేయాలని ఆదేశించారు.

# జీ తెలుగు డబుల్ బొనాంజా, సరిగమ పార్టీకి వేళాయెరా డిసెంబర్ 31 రాత్రి 10 గంటలకు

## .. సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న ప్రారంభం ప్రతిరోజు 8:30 గంటలకు

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలు గు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోద భరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘన ంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన సరిగమప పార్టీకి వేళా యెరా కార్యక్రమాన్ని డిసెంబర్ 31 రాత్రి 10 గంట లకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మలు పులు, అదిరిపోయే ట్వి స్టులతో సాగే సీరి యల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో సారి ఆకట్టుకునే అంశంతో సాగు చామంతి సీరియల్‌ను నూతన సంవత్సర కానుకగా అంది స్తోం ది. సరిగమ పార్టీకి వేళాయెరా డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ ఛామంతి జనవరి 1న(బుధవారం) ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు మీ జీ తెలుగులో..




ఛామంతి సీరియల్ పోస్టర్

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈఓ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, ఏపిటి మంజునాథ్, కలిసి సోమవారం నూతన సంవత్సరం 2025 వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ మాట్లా డుతూ.. 2025 నూతన సంవత్సరానికి సంబంధించి వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను నా చేతుల మ ఈదుగా ఆవిష్కరిం చడం చాలా సంతోషంగా ఉందని, అం దులో నూతన సంవత్సరానికి సంబంధించిన నా చేతులు మీదుగా మొదటి క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఇంకా చాలా సంతోషంగా ఉందన్నారు. వార్త యాజమాన్యంకు, విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, హెచ్ఎంలు, టీచర్లకు అడ్వాన్స్‌గా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వార్త రిపోర్టర్ బి.మల్లేష్ కూడా పాల్గొన్నారు.



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఈఓ తదితరులు

# 2నూతన సంవత్సర వేడుకల్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

కూడేరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అలా వ్యవహరించిన వారు ఎంతటి వారైనా సరే అసలు ఉపేక్షించేదే లేదని కూడేరు సీఐ రాజు హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా కాలుస్తూ కేక్ కటింగ్‌లు, పార్టీలు, డీజేలు, లౌడ్‌స్పీకర్లు లాంటివి ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా డాన్సులు చేయకూడదని, అలాగే మద్యం సేవించి వా హనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాదులు బెది రింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్లే వారిని సిబ్బందికి గురి చేయకూడదన్నారు. ఒక వేళ అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దొంగలు పట్టుబడక పోవడం బాధాకరం బాధితురాలు సునిత

నార్పల, డిసెంబర్ 30. ప్రభాత వార్త..నార్పల మండలంలో ఇంటి దొంగతనంపై బాధితురాలి విన్నపం నార్పల మండలంలోని ఉద్దిబావి చేనువీధికి చెందిన బి.సునిత (దీ/వీ బి.రామయ్య) తన ఇంట్లో గత ఆగస్ట్ 25,2024 న జరిగిన దొంగతనం గురించి మీడియా మిత్రుల ద్వారా న్యాయం కోరుతున్నారు. బంగారం, వెండి, నగదు దొంగిలించబడిన ఘటనపై పోలీసు విచారణ నిలకడగా జరగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే దొంగతనం సునిత గారి ఇంట్లో పట్టపగలే జరిగిన ఈ దొంగతనం తర్వాత, ఆమె నార్పల పోలీస్ స్టేషన్, గ్రీవెన్స్ డే మరియు ఎస్పీ ఆఫీస్‌లను అనేక సార్లు ఆశ్రయించినప్పటికీ, ఫలితంగా ఎటువంటి పురోగతి కనిపించలేదని తెలిపారు. డాగ్ స్క్వాడ్ దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలి ంచి, కొన్ని ఆధారాలు సేకరించినప్పటికీ, వాటి ద్వారా ఎటువంటి కీలక సమా చారం బయటపడలేదని ఆమె పేర్కొన్నారు. టెక్నాలజీ వినియోగం లేదడాగ్ స్క్వాడ్ ,ఫింగర్ ప్రింట్స్ ద్వారా ఆధారాలు ఉన్నా, వీటిని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎందుకు వెలికి తీయలేకపోయారు?.. ఫింగర్ ప్రింట్స్ ఆధా రంగా గుర్తింపు తెలియజేయడం సాధ్యమే కాదా?.. ఆధార్ లేదా ఇతర పద్ధతుల ద్వారా దొంగలను గుర్తించడం ఎందుకు జరగలేదు?.. అని ఆమె ప్రశ్నిస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యంపై ఆవేదనతో దుఃఖంతో సునిత తెలిపా రు, దొంగతనంపై అనుమానితుల ను తెలియజేసినా, పోలీ సులు ఎటువంటి దృష్టి పెట్టలేదని అనిపిస్తోంది. ఒకవేళ మా ఇంట్లో జరిగిన దొంగతనాన్ని పట్టించుకోకపోతే, రేపు ఇంకొక ఇంట్లో ఇలాంటిదే జరుగుతు ంది. దొంగలను వెంటనే పట్టుకుని, శిక్షించాల్సిన బాధ్యత పోలీసులదే. మీడియా సహకారం కోరిన బాధితురాలు సునీత. మీడియా మిత్రులారా, ఈ అంశాన్ని మీ పత్రికలలో లేదా ఛానళ్లలో ప్రాచుర్యం పొందేలా చేసి, ఈ కేసు విషయంలో మా బాధలను ఎవరికి తెలియ జేస్తారో తెలియ జేయండి. మా వంటి బాధితులకు న్యాయం జరిగేలా చేయడంలో మీ సహాయం కావాల్సి అంటూ సునిత గారు మీడియాను విజ్ఞప్తి చేశారు. పరిష్కారం ఎప్పుడు?.. నార్పల పోలీస్ స్టేషన్ సిబ్బంది దీనిపై స్పందించి, విచారణను వేగవంతం చేయాలని, దొంగలను పట్టుకోవడంలో చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరుతోంది.

# విషపూరిత గడ్డితిని 10 గొర్రెలు మృతి



విషపూరిత గడ్డితిని మృతిచెందిన గొర్రెలు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 30 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని బి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వీరనారప్ప అనే గొర్రెల కాపరికి చెందిన 10 గొర్రెలు సోమవారం ఎన్‌హెచ్ 44 హైవే పక్కన ఉన్న విషపూరిత గడ్డి తినడం వలన ఆకస్మాత్తుగా మృతి చెందటం జరిగింది. విషయం తెలు సుకున్న కాపరి సంబందిత ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఏవి రత్నకుమార్ వారికి సమాచారం తెలియ జేయగా సంఘటన స్థలానికి వైద్యాదికారితోపాటు ,పశువైద్యసహాయకులు భానుప్రకాష్, రైతుస హాయక కేంద్రల సహాయకులు రాజక్ ప్రదీప్ చైతన్య, పశుగణ సహాయకులు హుటా హుటినా సంఘటన స్థలానికి చేరుకొని, జబ్బుచేసిన గొర్రెలకు వైద్య సేవలు అందించి గొర్రెలను ప్రమాదాలనుండి కాపాడారు. అనంతరం గొర్రెల కాపారులకు ఇలాంటి ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అవగాహన కల్పించారు. జరిగిన నష్టాన్ని జిల్లా అదికారులకు నివేది కలను సమర్పించడం జరుగుతుందన్నారు. జరిగిన నష్టంను దాదాపు లక్షన్నర వరకు గొర్రెల కాపరికి నష్టంజరిగింది తెలిపారు.

# ప్రవీణ్‌సాయి మరణం బాధాకరం



ప్రవీణ్ మృతదేహాని కి నివాళులు అర్పిస్తున్న అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైసీపీ సోషియల్ మీడియా మాజీ జిల్లా కన్వీనర్ ప్రవీణ్‌సాయి విటల్ అకాల మరణం బాధాక రమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. నగరంలోని శారద నగర్‌లో నివశిస్తున్న శారద నగర్ విటల్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. విష యం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తన నివాసానికి వెళ్లి ప్రవీణ్‌సాయి విటల్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టతకు ప్రవీణ్‌సా యి చేసినసేవలు మరువలేనివ న్నా రు. వారి కుటుంబీకులను పరా మర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా పం చాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీం ద్రారెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, మహిళా వి భాగం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి మహానందరెడ్డి, కార్పోరేటర్ సంపంగి రామాంజినే యులు, వైసీపీ నేతలు సుబ్బారెడ్డి, నిజాంతోపాటు పలువురు ప్ర వీణ్‌సాయి విటల్ మృతదే హా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నాగసుధామణి, W/o నాగేంద్ర, D.NO: 5-3A, చిన్నపొలమడ, తాడిపత్రి నందు నివసిస్తున్న నాగసుధామణి తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూలు స్థిరాస్తి పైన ఎవరికైనా ఎటువంటి క్లైములు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

This Property holder Name : NAGASUDHAMANI

SY NO: 617 B1

The property is situates in Tadipatri (M) with the following particulars.

DOC NO: 1331/2009, Total Area: 9.46 Cents

East: 20 అడుగుల రోడ్డు, South: పెద్ద పొలమడ నుండి తాడిపత్రి రోడ్డు, West : ఇతర భూమి, North: ప్లాట్ నెం. 41

C.RAMESHNATH REDDY (Advocate), THADIPATRI

# ఎమర్జెన్సీ (హాస్పిటల్)లో పనిచేసే శానిటేషన్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న వైద్య అధికారులపై కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి - ఏఐటియుసి నేతలు

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనంపతురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేసే శానిటేషన్ వర్కర్లకు, సెక్యూరిటీ గార్డులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ కార్మికులకు చెల్లించాలని, కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని, జీవో నెంబర్ 549 ప్రకారం కనీసం వేతనం 16000 ఇవ్వాలని, కార్మికుల జీతాలపై నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి వైద్య అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌లోని జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శిలు జి.చిరంజీవి వికె కృష్ణుడు ఏపి మెడికల్ ఎంప్లాయీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా నాయకులు భార్గవి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# దళితులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి.

అనంతపురం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: అనంతపురం రూరల్ మండలంలోని మనీలా గ్రామం లో ని దళితులకు ఇంటి పట్టాల మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాసిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటి న్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాస యోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపు లేదని ప్రభుత్వం ఇచ్చిన ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతారు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని కాకి లెక్కలతో 32 లక్షల మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ పేదల స్థలాలు పట్ల సుమకత చూప లేదని పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం 1,80,000 మాత్రమే ప్రకటించారని ఈ ఆర్థిక సాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేని స్థితిలో పేదలు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరూ పియోగంగా మారాయని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణా ల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని పేదలకు వాటి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం ధనుంజయ, శాఖా కార్యదర్శి వెంకటరముడు, నాగేష్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ మోహన్ కుమార్కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

# పిఎస్‌హెచ్‌ఎం జిల్లా కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నగరంఒలని శ్రీమేధా జూనియర్ కళాశాలలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం (పిఎస్‌హెచ్ఎం) అసోషియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గంను స్టేట్ కౌన్సిలర్ మర్రిస్వామి ఆధ్వర్యంలో, సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా కెటి.రంగప్రసాద్, జిల్లా అధ్యక్షులుగా జి.నారాయ ణస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.రమణప్ర సాద్, ఉపాధ్యక్షులుగా జి.గంగరాజు, సహకార్యదర్శిగా జనార్ధన్‌రెడ్డి, జిల్లా ట్రెజరర్‌గా ఎ.ఈశ్వరయ్య, సలహాదారులుగా కె.ఓబుళపతి, గౌరవ సలహాదారులుగా బి.హనుమప్ప, ప్రత్యేక ఆహ్వానితులుగా ఇజి నాగభూషణ, సూర్యనారాయణ, గంగాధర్, ఏడు నియోజకవర్గ బాధ్యులుగా మురళీప్రసాద్, బండి లక్ష్మన్న, కమతం ఈశ్వరయ్య, చిత్రా ఆంజినేయులు, కిషోర్, సురేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



నూతన జిల్లాకార్యవర్గం సభ్యులు

# ఎస్సీ కార్పోరేషన్ ఇన్‌చార్జ్ ఈడిగా సోషల్ వెల్ఫేర్ డిడి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ఎసీ స్ కార్పోరేషన్ ఈడిగా పనిచేస్తున్న సారయ్యను ఇటీవల ప్రభుత్వము సస్పెండ్ చేసింది. దీంతో ఇన్‌చార్జ్ ఈడిగా సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్ సూర్యనారాయణరెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**GUNTAKAL MUNICIPALITY**
**e procurement Short Tender Notice**

| S. No | e -Tender Notification No | No of Works | Estimate Cost in Lakhs |
|---|---|---|---|
| 1 | 10/2024-25/GENERAL FUNDS/E3 dated : 30.12.2024. 3rd call | 15 | Rs.132.60 |
| 2 | 12/2024-25/GENERAL FUNDS/E3 dated : 30.12.2024. 3rd call | 2 | Rs.11.25 |
| 3 | 54/2024-25/GENERAL FUNDS/E3 dated : 30.12.2024. 2nd call Short Tender | 2 | Rs.7.05 |

Further details can been seen at e-procurement market place i.e., *www.tender.apeprocurement.gov.in*

**Sd/- Commissioner,** Guntakal Municipality.

04ATP30_04ATP30.qxd 30-12-2024 PM 11:23 Page 1



# ఇంటర్ విద్యార్థి ఆచూకి కనిపెట్టండి

## - జిల్లా ఎస్పీ రత్నకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి - ఎస్పీతో మర్యాద పూర్వకంగా భేటి
## - కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలు గాడిన పడ్డాయన్న సునీత

రామగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నాలుగు రోజుల క్రితం ధర్మవరం నుంచి మచిలీపట్నం రైలులో ప్రయాణించి కనిపించకుండా పోయిన ఇంటర్ విద్యార్థి మనోజ్‌కుమార్ ఆచూకి కనుగొనాలని జిల్లా ఎస్పీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ రత్నతో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతలపై ఇరువురు చర్చించారు. ఈ నెల 26న రామగిరి మండలం కుంటిమద్ది పంచాయితీలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన 17 ఏళ్ల మనోహర్‌కుమార్ కనిపించకుండా పోయిన అంశం గురించి చర్చించారు. విజయవాడ కేమ్‌బ్రిడ్జి కళాశాలలో చదువుతున్న మనోజ్‌కుమార్ ఈ నెల 26న ధర్మవరం నుంచి మచిలీప్నటం వెళ్లే రైలులో బంధువులతో కలిసి బయల్దేరాడని, బంధువులు గుంటూరు రైల్వే స్టేషన్‌లో రైలు నుంచి దిగగా విజయవాడ జంక్షన్‌లో దిగాల్సి న మనోజ్ ఆచూకీ లేకుండా పోయాడన్నారు. ఈ ఘటనపై విజయవాడ సత్య నారాయణపురం పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశారని ఇప్ప టి వరకు బాలునికి సంబం. ంచిన ఎలాంటి సమాచారం లేదన్నారు. ఈ సంఘ టనను సీరియ స్‌గా తీసుకుని బాలు డు ఆచూకీ కనుగొనాలని ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. ఈ సం దర్భం గా సునీత మాట్లాడు తూ.. కూటమి ప్రభుత్వం అది . కారంలోకి వచ్చాక శాంతిభద్ర తలు అదుపులో ఉన్నాయ న్నారు. గతంలో ఉన్న కక్ష సాధింపులు ఇప్పుడు ఎక్కడా లేవన్నారు. చట్టం ముందు అంతా సమా నమేనని, పోలీసులకు తాము పూర్తిగా సహకరిస్తామన్నారు ఎమ్మెల్యే సునీత తెలిపారు.



ఎస్పీకి పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

# నవ చండీ యాగాంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త,

పట్టణంలోని రాష్ట్ర తెదేప ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి స్వగృహంలో మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన నవ చండీయాగం నిర్వహించారు, అనంతరం సోమవారం సాయంత్రం టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు నవ చండీ యాగం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు అందుకున్నారు . ఇందులో భాగంగానే ఎమ్మెల్యే రాజుకు వేద పండితులు పూలమాలలు వేసి ఆశీర్వదిం చారు ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ :నవ చండీయాగం ఏర్పాటు చేయడంతో మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉండాలన్నారు. పుష్కలంగా వర్షాలు పడి పంటలు బాగా పంటలు పండాలని, ఏడుకొండ లస్వామి . విగ్నేశ్వరుడు ఖి అమ్మ వారు ల ఆశీస్సు లు ఎల్లవే ళలా నియోజ కవర్గ ప్రజలకు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. క్లాస్ 1 కాంట్రాక్టర్ జయప్ప . జిల్లా కార్యనిర్వాహక కార్య దర్శి న్యాయవాది రాధాకృష్ణ , మాజీ సర్పంచ్ చంద్రప్ప , క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు . జడ్పిటిసి ఉమేష్ . మండల కన్వీనర్లు దాసిరెడ్డి . లక్ష్మీనారా యణ . సుబ్బారెడ్డి నాయ కులు .కార్యకర్తలు . మహిళ ు తదితరులు పాల్గొన్నారు .



నవ చండి హోమంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజు

# స్ఫూర్తి ప్రదాత ఏ.ఎం. లింగన్న

## - సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి - ఘనంగా సేవా మందిరం ఆవిర్భావ దినోత్సవం

హిందూపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు ఎ.ఎం. లింగన్న జీవితమే మనందరికీ స్ఫూర్తి అని మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. పరిగి మండలం సేవా మంది రంలో ఎ. ఎం.లింగన్న వర్ధంతి సందర్భంగా సేవ మందిరం వ్యవ స్థాపక దినోత్స వము సోమవారం ఘనంగా జరిగింది. సేవా మంది రం నిర్వాహ కులు, కాంగ్రెస్ నేత కె.టి. శ్రీధర్, సతీమణి సరితా నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రఘువీరారెడ్డి హాజరయ్యారు. ప్రాంగణ ంలోని లింగన్న సమాధికి ఆయన పూలమాల వేసి నివాళుల ర్పి ంచారు. అదేవిధంగా చిత్రపటానికి కూడా నివాళులర్పించిన తర్వాత సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు సేవా మందిరం రహస్య కేంద్రంగా ఆనాడు లింగన్న ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యతోనే సామాజిక చైతన్యం సాధ్యమని విద్యా సంస్థలను ఏర్పాటు చేశారని, ఆయన ఆశయాల సాధనకు మాజీ ఎమ్మె ల్యే దివంగత తిప్పేస్వామి అనుసరించగా నేడు శ్రీధర్ దాన్ని కొనసాగించడం ప్రశం సనీయం అన్నారు. సమావే శంలో స్వత ంత్ర సమరయోధులు విఎన్ రెడ్డితో పాటు కవులు, కళాకారులు, సడ్లపల్లి చిదం బరెడ్డి, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, రిటైర్డ్ డి.ఎస్.పి. చంద్ర శేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు కొండూరు వేణుగో పాల్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ కౌన్సి లర్ బోయ నాగరాజు, కృపాకర్ రెడ్డి, రామ లింగం, మొదలగు వారు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నూతనంగా రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు.



లింగన్న సమాధికి నివాళులర్పిస్తున్న రఘువీరా



సభలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

# ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడండి..

## వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోండి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన సత్యసాయి జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం

సత్య సాయి జిల్లా వైద్యము డిసెంబర్ 30 ప్రభాతవార్త:

సత్యసాయి జిల్లాకు వైద్యాధికారిగా నియామకమైన ఫైరోజా బేగం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెనుకవైపున ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని జిల్లా వైద్యాధికారినీ ఫైరోజా బేగం మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందజేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అంది ంచాలని ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి జిల్లా వైద్యాధికారిని ఫైరోజా బేగం కు సూచించారు. వైద్య అధికారులు నిత్యం ఆసుపత్రిలో అందు బాటులో ఉండి సేవ లందించే వి ధ ంగా చూడాలని కోం ారు. ఈ కార్యక్ర మ ంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొర్ల కుం ట ఆంజనప్ప ,పు ట్టపర్తి నియోజ కవర్గ టీ డీపీ నాయకులు బిల్డర్ మహమ్మద్ రఫీ, నాయకులు, కార్యకర్తలు తది తం ులు పాల్గొ న్నారు.



స్థానిక ఎమ్మెల్యేని కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

# కోట్లు విలువైన స్థలం ఆక్రమించి కాంప్లెక్స్ నిర్మిస్తుంటే కనబడదా..?!

## -మేజర్ పంచాయతీ సమావేశంలో నిలదీసిన అధికార టీడీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులు
## -నోటీసులు జారీ చేస్తే తీసుకోకుండా తనపై, సిబ్బందిపై దౌర్జన్యం చేస్తున్నారన్న పంచాయతీ కార్యదర్శి
## -దౌర్జన్యం చేస్తుంటే పోలీసులకు తక్షణం పిర్యాదు చేయాలని డిమాండ్ చేసిన వార్డు సభ్యులు
## -శివరామిరెడ్డి కాలనీలో పబ్లిక్ పర్పస్ స్థలం ఆక్రమించి ఇళ్లు కడుతున్నారని చర్యలకు డిమాండ్

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ శివారు రాములమ్మ గుడి ప్రాంతంలో జాతీయ రహదారికి పక్కన కోట్ల రూపాయలు విలువచేసే రోడ్డు స్థలాన్ని ఎవరో ఆక్రమించి ఏకంగా కాంప్లెక్ నిర్మిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని అధికార తెలుగుదేశం పార్టీ మద్దతుదారులైన వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, ఎం.రవి, పి.నిరంజన్‌గౌడ్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత ఆధ్యక్షతన కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో పంచాయతీ సాధారణ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభమై అజెండాలోని అంశాలపై చర్చ జరుగుతున్న క్రమంలో అధికార పార్టీ మద్దతుదారులైన సదరు వార్డు సభ్యులు ఆక్రమిత స్థలంలో అక్రమ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోందంటూ వాటి ఫోటోలను ప్రదర్శించి నిరసన తెలిపారు. పబ్లిక్ పర్పస్ స్థలాలతోపాటు రోడ్డు స్థలాలను పరిరక్షించాల్సి న బాధ్యత పంచాయతీకు లేదా అని కార్యదరి ్శ, పాలకపక్షాన్ని నిలదీశారు. దీంతో స ్పందించిన కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ నిర్మాణాలు ప్రారంభం కాగానే పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నారని సదరు స్థలం తమదేనని నిరూపించుకునే డాక్యుమెంట్లు వారంలోగా పంచాయతీకు సమర్పించి నిరూపించుకోవాలని అప్పటి వరకు అక్కడ నిర్మాణాలు ఆపాలని లేకుంటే తామే తొలగిస్తామమని నోటీసులు జారీ చేశామన్నారు. అయితే నోటీసులు తీసుకోకుండా ఆక్రమణదారు నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన సిబ్బందితోపాటు తనపై దౌర్జన్యం చేసి కొట్టడానికి వచ్చారని ప్రకటించారు. దీంతో తీవ్రంగా పరిగణించిన వార్డు సభ్యులు ఆక్రమణదారు దౌర్జన్యం చేస్తుంటే ఎందుకు పోలీసులకు పిర్యాదు చేయలేదని వెంటనే చేయాలని పట్టుబట్టారు. దీంతో కార్యదర్శి మాట్లాడుతూ పోలీసులకు పిర్యాదు చేస్తామని అప్పటివరకు అక్కడ నిర్మాణాలు ముందుకు సాగకుండా చర్యలు తీసుకుంటామని సమావేశంలో ప్రకటించారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో 10 సెంట్లు పబ్లిక్ పర్పస్ స్థలం ఉంటే గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి అందులో 4 సెంట్ల స్థలంను ఆక్రమించి ఏకంగా ఇంటి నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతులిచ్చారని అధికార పార్టీ మద్దతుదారులైన సదరు వార్డు సభ్యులు మండిపడ్డారు. అక్కడ ఎంత పబ్లిక్ పర్పస్ స్థలం ఉందో కూడా పంచాయతీకు తెలియదా అని నిలదీశారు. దీంతో కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ సదరు వ్యక్తి నిర్మాణ స్థలానికి సంబంధించి ఇంటి పట్టా చూపుతున్నారని చెప్పగా ఇంటి పట్టా చూపినంత మాత్రాన స్థలం ఆయనదే అయిపోదని వెంటనే కొలతలు వేయించి నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ జి.వన్నప్ప పంచాయతీకు బకాయిపడ్డ మొత్తం చెల్లించారా అని ప్రశ్నించిన అధికార పార్టీ మద్దతుదారులైన వార్డు సభ్యులు మూడు సమావేశాల్లోగా చెల్లించకుంటే అనర్హత వేటుకు సిఫార్సు చేస్తూ తీర్మాణం చేయాలని పట్టుబట్టారు. సమావేశం అజెండాలో 99శాతం ఖర్చు పద్దుల బిల్లులకు, ఇంటి నిర్మాణాల అనుమతుల అంశాలనే అజెండా పొందుపర్చగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, ముష్కిన్‌సాబ్, వేల్పుల వాసుదేవుడు, పి.శర్మస్, నీలూరి రత్న, సుద్దల మౌనిక, వడ్డే జనకి, కురుబ మాధవి, బోయ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమించిన స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోందని ఫోటోలు ప్రదర్శిస్తున్న అధికారి టీడీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులు



సమావేశంలో పాల్గొన్న సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు

# నేడు సామాజిక పెన్షన్ల పంపిణీ

## - జిల్లాలో 2,64,629మందికి రూ .114.46కోట్లు పంపిణీ - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్), డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా జనవరి నెల పింఛను చెల్లింపులు జనవరి 1వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు సెలవు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీ మంగళవారం ఉదయం 6.00 గంటల నుంచి పెన్షన్ పంపిణీ ప్రారంభమవునని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీన ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి 02.01.2025 తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జనవరి నెలలో 2,64,629 మంది ఫించన్ దారులకు 114.46 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా 31వ తేదిన 100 శాతం ఫించన్లు పంపిణీచేయాలని, దానికి అనుగుణంగా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 31న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన 5,700 మంది సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఈ నెలలో గత రెండు నెలలలో వివిధ కారణంలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలతో కలిపి 3 నెలలు మొత్తం పంపిణీ చేయబడుతుందన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి 236 మందికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, ఉమ్మడి జిల్లాల జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బ య్య డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నీలం సంజీవరెడ్డి మైదానంలో పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ ధారుడ్య పరీక్షలు ప్రారంభం

## - జిల్లా ఎస్పీ దగ్గరుండి దేహదారుఢ్య పరీక్షలను పర్యవేక్షణ

అనంతపురం, డిసెంబర్ 30, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నీలం సంజీవరెడ్డి మైదానంలో సోమవారం కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభమై య్యాయి. జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రక్రియ యావత్తు సాంకేతిక పరిజ్ఞానంతో జోడించి నిర్వహి స్తుండడంతో పూర్తి పారదర్శక ంగా కొనసా గుతోంది. అభ్యర్థులు మైదానంలోకి అడుగ ుడింది మొదలు తిరిగి బయటికి వెళ్లే వరకు ఆయా విభాగాల సిబ్బంది పకడ్బందీగా పక్కాగా విధులు నిర్వర్తిం చేలా ఎస్పి స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు.దళారులు, మధ్య వర్తుల మాట లు నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. అభ్య ర్థుల ప్రతిభ, సామర్థం ఆధారంగానే ఉద్యోగం వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకో వాల న్నారు. అత్యంత అధునాతన టెక్నాలజీని వినియోగించి సిసి కెమేరాల పర్యవేక్షణలో ఇక్కడ దేహదారుఢ్య పరీక్షల ప్రక్రియ కొనసాగు తోందన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని ఎవరైనా మోసపు మాటలు చెప్పినా, ఆశ్రయించినా అలాంటి వారి సమాచారాన్ని వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీ సులకు తెలియ జేయాలన్నారు.పోలీసు నియామక పక్రియలో భాగంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు అనంతపురం నీలం సంజీవరెడ్డి మైదానంలో సోమవారం దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈరోజు నుండీ జనవరి 17 వరకు జరిగే ఈ ప్రక్రియకు పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది హాజరుకా నున్నారు. ఈరోజు అభ్య ర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించడం ఆతర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ నిర్వహించారు. అనంతరం ...పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి ఆరోపణలు, పొరపా ట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్ ఎఫ్ ఐ డి కంప్యూట రైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరిగేలా సాంకేతిక పరిజ్ఞానా న్ని విరివిగా వినియోగించారు. జిల్లా ఎస్పీ అక్కడే ఉంటూ స్వీయ పర్య వేక్షణ చేశారు. ఎదైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి జనవరి 17వ తేదిన అప్పీలుకు రావాలని సూచించారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలి. ఈ కార్యక్రవ ంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా, జిల్లాలోని డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జి ల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఐ.టి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ ధారుడ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ అక్బర్‌సాబ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జాతీయ తెలుగు వార్త దినపత్రిక ఆధ్వర్యంలో వెలువడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలోని అక్బర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ అక్బర్‌సాబ్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త తెలుగు జాతీయ దినపత్రిక పాఠకులకు మంచి సంద ేశాన్నిస్తూ నూతన సంవత్సరం సందర్భంగా మల్టీకలర్ క్యాలెండర్‌ను పాఠకులకు అందించడం ఆనందించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ ఆరిఫ్, సిబ్బంది, వార్త ఆర్‌సి ఇన్‌చార్జ్ వెంకటరమణ, శ్రీకాంత్, షెక్షావలి పాల్గొన్నారు.



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ అక్బర్‌సాబ్

# అసత్యాలు మాని హామీలు అమలుపై దృష్టి సారించండి

## - బురదచల్లే రాజకీయాలు సహించం - నగరమేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్యాలు మాని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సారించాలని నగరమేయర్ మహమ్మద్‌వసీం సూచించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం మేయర్ మహమ్మద్‌వసీం డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే 15 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారన్నారు. సూపర్ సిక్స్ హామీలను పట్టించుకోలేదన్నారు. కూటమి నేతలను హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలు కక్షసాధింపులు చేస్తున్నారన్నారు. రైతు ర్యాలీ, విద్యుత్ చార్జీల పెంపుపై పోరుబాటకు పెద్దఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేస్తే చూసి ఓర్వలేక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జనాలు లేరని మాట్లాడారన్నారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజల వద్దకు వెళ్లి వైసిపి పాలనలో అభివృద్ధి జరగదలేని మాట్లాడుతున్నారని మీరు వెళుతున్న రోడ్లు, మీరు చూస్తున్న కాలువలు అభివృద్ధి చేసింది వైసిపి హయాంలోనే అన్ని విషయం ప్రజలందరికి తెలుసన్నారు. నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైసిపిదేనన్నారు. అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్వి ఆధ్వర్యంలో 1045 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఐదేళ్ల పాలనలో జరిగాయన్నారు. వైసిపి నేతల ఒత్తిడితోనే కమీషనర్ సెలవుపై వెళ్లారని ఎమ్మెల్యే మాట్లాడడం సరికాదని ఎవరు ఫోన్లు చేసి బెదిరిస్తే కమీషనర్ సెలవుపై వెళ్లారో అందరికి తెలుసన్నారు. పారిశుద్ధ్యంపై వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి శుభ్రం చేయించానని ఎమ్మెల్యే ప్రచారం చేసుకున్నారని తమ పాలకవర్గం రెండేళ్ల క్రితమే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రతి రోజు 10, 15 సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో డంప్‌యార్డ్ తరలింపు, ప్రోటాక్షన్ వాల్ నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు హామీలు ఏమయ్యాయని ప్రతి సారి ముఖ్యమంత్రిని కలిశాను, మంత్రులను కలిశాను అని చెబుతున్నారు తప్పా నిధులు ఎంత తెచ్చారో ప్రజలకు చెబితే బాగుంటుందని హితవు పలికారు. పదే పదే గత పాలనలో అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతున్నారని మీ ప్రభుత్వమే అధికారంలో వుందని మీరు లెటర్లు ఇచ్చి తెచ్చుకున్న అధికారులే విధుల్లో వున్నారని చేతనైతే విచారణ జరిపించాలని బురదజల్లే రాజకీయాలు చేస్తే సహించమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ వైసిపి పాలనలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరంలో 1045 కోట్లతో ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు అభివృద్ధితో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కూటమి 7 నెలల పాలనలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్ మాట్లాడుతూ వైసిపి పాలనలో క్యాలెండర్ రూపొందించి ప్రతి ఇంటికి సంక్షేమం అందించి ప్రతి కుటుంబం సంతోషంగా వుంచారన్నారు. 7 నెలల పాలనలో ఫించన్లు తప్పా ఏ ఒక్క సంక్షేమ పథకం అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పోరేటర్ సాకే చంద్రలేఖ మాట్లాడుతూ కూటమి పాలనలో విద్యుత్ చార్జీలను పెంచి పేద ప్రజలపై భారం మోపారన్నారు. నగరంలో పేదలు నివసించే అంబేద్కర్ గర్‌లో 2 కోట్ల అభివృద్ధి పనులు వైసిపి పాలనలో చేశామని 7 నెలల పాలనలో ఒక్క రూపాయి ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కార్పోరేటర్లు సాకే చంద్రలేఖ, సోనీ రమణ, ఇషాక్, శ్రీనివాసులు, తాజేశ్వరి, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, నాయకులు జావిద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్‌వసీం

# హెల్మెట్ ఆవశ్యకతపై పోలీసులు బైకుర్యాలీ

## - ర్యాలీని ప్రారంభించిన డిఎస్‌పి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో హెల్మెట్ ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రజలతో కలిసి సోమవారం బైకుర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు హెల్మెట్లు ధరించి పోలీసులు బైకుర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా ఈ ర్యాలీని డిఎస్‌పి రామకృష్ణుడు రూరల్ పోలీసుస్టేషన్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భగా డిఎస్‌పి మాట్లాడుతూ మోటర్‌సైకిళ్ల ప్రమాదాల్లో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇంటి నుండి మోటర్‌సైకిల్‌పై బయలుదేరే ముందు తమకంటూ కుటుంబం ఉందని తమకు ఏమైనా ప్రమాదం, హాని సంభవిస్తే కుటుంబం అంతా బాధపడాల్సి వస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. హెల్మెట్ ధరించిన సమయంలో ఏదైనా ప్రమాదం జరిగినా చిన్న చిన్న దెబ్బలు తగిలి ప్రాణాపాయం లేకుండా బయటపడవచ్చని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ తాడిపత్రి రూరల్ పోలీసుస్టేషన్ నుండి నందలపాడు బ్రిడ్జి వరకు అక్కడి నుండి రూరల్ పోలీసుస్టేషన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రిరూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, తాడిపత్రిరూరల్ రూరల్ ఎస్‌ఐ కాటయ్య, తాడిపత్రి పట్టణ ఎస్‌ఐ గౌస్, పెద్దపప్పూరు ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్, తాడిపత్రి సబ్ డివిజన్ సిబ్బంది, తాడిపత్రి ప్రజలు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, ప్రజలు